www.aksharadarbar.com
గురువారం 03, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :204 | పేజీలు : 06 | వెల : 05

వీసీ ఎవరో ?



- రేపు సెక్రటేరియట్‌లో సెర్చ్ కమిటీ భేటీ..
- కేయూ వీసీ నియామకంపై నిర్ణయం !
- ఉప కులపతి కోసం 158 మంది దరఖాస్తు..
- కేయూ నుంచి పోటీలో నలుగురు ప్రొఫెసర్లు..
- 8 మంది రిటైర్డ్ ప్రొఫెసర్ల దరఖాస్తు..
- ముగ్గురి పేర్లతో జాబితాను గవర్నర్‌కు పంపనున్న అధికారులు
- వీరిలో నుంచి ఉప కులపతి ఎంపిక
- నెలలోపే విశ్వవిద్యాలయానికి కొత్త వైస్ ఛాన్స్‌లర్..!
- పొలిటికల్ వీసీలు వద్దు.. అకాడమిక్ వీసీలు కావాలి

05

- ఆకుట్ జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి లేఖ



- కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సమంతను వివాదంలోకి లాగడంపై సర్వత్రా విమర్శలు
- సినీ, రాజకీయ నేతలే కాకుండా సామాన్యుల నుంచి మంత్రిపై ఆగ్రహావేశాలు
- హీరో హీరోయిన్లపై తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్న ఫైర్ బ్రాండ్..
- అయినా చల్లారని చిచ్చు..
- నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా..
- లీగల్ నోటీస్ పంపిన కేటీఆర్
- రాష్ట్రంలో పలుచోట్ల దిష్టిబొమ్మల దహనాలు
- ఖండించని సొంత పార్టీ నేతలు
- వరంగల్ తూర్పులోనూ కొండాకుప్రతికూలంగా రాజకీయ పరిణామాలు
- ప్రధాన అనుచరుడి వైఖరితో మరింత తలనొప్పులు..
- ఉత్కంఠ రేపుతున్న తాజా రాజకీయ పరిణామాలు

02

సమంత, నాగ చైతన్యను ఉద్దేశించి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం

ఉక్కిరిబిక్కిరి

తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరున్న మంత్రి కొండా సురేఖ చిక్కుల్లో పడ్డారు. ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సమంత, నాగ చైతన్యను ఉద్దేశించి మంత్రి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. కేటీఆర్‌ను తిట్టే క్రమంలో సమంతను వివాదంలోకి లాగడంపై సినీ, రాజకీయ వర్గాల నుంచే కాకుండా సామాన్య ప్రజల నుంచి కూడా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఆయా పార్టీల్లోని సీనియర్ నేతల నుంచి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత పెల్లుబుకడంతోపాటు సొంత పార్టీ నేతలు, ప్రభుత్వం నుంచి కూడా సహకారంలేకపోడంతో వెనక్కి తగ్గిన సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయినప్పటికీ.. ఆందోళనలు సద్దుమణగలేదు. కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ చేయగా.. తన పరువుకు భంగం కలిగిందంటూ హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారు. మంత్రి కొండా సురేఖపై పరువు నష్టందావా వేయడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలోనే వరంగల్ తో పాటు రాష్ట్రంలోని పలుచోట్ల సురేఖ దిష్టిబొమ్మలను అక్కినేని అభిమానులు తగులబెట్టారు. ఓ పక్క రాష్ట్రంలో ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడగా, సొంత నియోజకవర్గంలో చోటుచేసుకున్న పరిణామాలు సురేఖకు మరింత తలనొప్పిగా మారాయి. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో కొండా దంపతులకు ప్రధాన అనుచరుడిగా పేరున్న నేత వైఖరితో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ వరుస పరిణామాలు కొండా శిబిరాన్ని మరింత కలవరానికి గురిచేస్తున్నాయి. ఈక్రమంలోనే తాజా రాజకీయ పరిణామాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ముగ్గురు సీఐలు 13 మంది ఎస్సైలపై వేటు!

- అక్రమ ఇసుక రవాణా కట్టడిలో విఫలం ఫలితం
- మల్టీ జోన్-2 ఐజీపీ సత్యనారాయణ ఉత్తర్వులు
- తదుపరి చర్యలు పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై ఉంటాయని వెల్లడి

04

ఫర్టిలైజర్స్.. ఫ్రాడింగ్

- కాటారంలో ఫర్టిలైజర్ షాపుల దందా
- క్రాంతి కుమార్ ఫర్టిలైజర్ షాప్ సీజ్
- జోరుగా నకిలీ, కాలంచెల్లిన మందుల అమ్మకాలు
- మామూళ్లు తీసుకుంటున్న అధికారులు

04



ముందుగా భూమి యజమానికి ఆఫర్!

- రూ.2 లక్షలు ఇవ్వాలని మధ్యవర్తుల ద్వారా ప్రతిపాదన
- భూమి తనదే అయినందున డబ్బు ఇవ్వలేనన్న యజమాని
- లాభం లేదని రియల్టర్ ద్వారా రెవెన్యూ అధికారి ఆర్థిక లబ్ధి
- నిఘా విభాగాల ఆరా... వెలుగులోకి నదరు అధికారి బాగోతం
- బయటకొస్తున్న ఆయన అక్రమాల చిట్టా
- రెవెన్యూశాఖలో 'అక్షరదర్బార్' కథనాలపై చర్చ

03

కాజీపేటజాగీర్ లో మూడున్నర ఎకరాల ప్రైవేట్ భూమిని ఓ రియల్టర్ పరం చేయడానికి ముందు రెవెన్యూ అధికారి ఈ భూమి యజమానికి ఓ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. దీనికి భూమి యజమాని ముందుకు రాకపోవడంతో రెవెన్యూ అధికారి మూడున్నర ఎకరాల భూమిని రియల్టర్ వశం చేసినట్లు సమాచారం. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని కాజీపేటజాగీర్ పరిధిలో ఓ దళితుడికి చెందిన మూడున్నర ఎకరాల విలువైన భూమిని రెవెన్యూ అధికారి ఒకరు ధరణి పోర్టల్ అమల్లోకి రావడానికి ముందు జరిగిన ఎల్ఆర్ యూపీలో రియల్టర్ కు కట్టబెట్టిన విషయమై మంగళ, బుధవారం 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ భాగోతం నడిపిందెవరు?, వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఎంత ఉందనే అంశంపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. –అక్షరదర్బార్, నిఘావిభాగం



కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డికి గాయాలు

- షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి
- కుప్పకూలిన వేదిక
- అదుపుతప్పి కిందపడిన మహిళా నేత
- హుటాహుటిన దవాఖానకు తరలించిన అభిమానులు
- తొర్రూరు పట్టణంలో ఘటన

05